TGTEL/26/A0372

మన మహాతి న్యూస్

తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, డాక్టర్. ప్రకాస్ జాదవ్ సంపుటి : 01 సంచిక : 98 బుధవారం, మే 06, 2026 , పేజీలు - 5 వెల: 4/- manamahatinews.com

మూడు, నాలుగు రోజుల్లో రైతుల

సమస్యలు పరిష్కరిస్తాం

- హనుమకొండలో రాష్ట్రస్థాయి మెగా రైతు మేళాను ప్రారంభించిన మంత్రులు
- రైతులకు ఎకరానికి రూ.12 వేలతో పాటు వ్యవసాయ పరికరాలు ఇస్తున్నామన్న పొంగులేటి
- రైతును రాజు చేసే వరకు విశ్రమించబోమని వ్యాఖ్య

హనుమకొండ: సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రైతుల పక్షపాతి ప్రభుత్వం నడుస్తోందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. రూ.లక్ష రుణమాఫీ చేసేందుకు గత ప్రభుత్వానికి పదేళ్లు పట్టిందని ఆయన ఎద్దేవా చేశారు. వారు(బీఆర్ఎస్) రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టినా రైతులకు రూ.21 వేల కోట్లు చెల్లించామన్న ఆయన వరి వేసిన రైతులకు మద్దతు ధరతో పాటు సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇస్తున్నట్లు తెలిపారు. హనుమకొండలో ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన రాష్ట్రస్థాయి మెగా రైతు మేళాను ప్రారంభించిన సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ, పలువురు ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.నాలుగు రోజుల్లో రైతుల సమస్యలు పరిష్కరిస్తాం : గత ప్రభుత్వ హయాంలో వరి వేస్తే ఉరి అన్నారని, తాము మాత్రం రైతును రాజు చేసే వరకు విశ్రమించబోమని పొంగులేటి శ్రీనివాస్? రెడ్డి తెలిపారు. రైతులకు ఎకరానికి రూ.12 వేలతో పాటు వ్యవసాయ పరికరాలు ఇస్తూ, కేంద్ర ప్రభుత్వ మ్యాచింగ్ గ్రాంటుకు రూ.1200 కోట్లు చెల్లిస్తున్నామన్నారు. మూడు, నాలుగు రోజుల్లో రైతుల సమస్యలు పరిష్కరిస్తామని, ఆ బాధ్యత పరిష్కరిస్తామని, ఆ బాధ్యత ఇన్‌ఛార్జ్ మంత్రు పరిష్కరిస్తామని, ఆ బాధ్యత ఇన్‌ఛార్జ్ మంత్రు . సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతుల పక్షపా తంగా పనిచేస్తున్న సంగతి మీకు తెలియంది కాదు. ఆనాటి ప్రభుత్వం ఏవైతే అరకొర పనులు చేస్తే వాటన్నింటిని కొనసాగిస్తునే ఉన్నాం. గత ప్రభుత్వ హయాంలో లక్ష రూపా యల రుణమాఫీ చేయడానికి పదేళ్లు పడితే ఈ ప్రజాప్రభుత్వంలో రైతులకు ఇచ్చిన మాట ప్రకారం 25 లక్షల రైతన్నలకు రూ.21 వేల కోట్లు ప్రభుత్వం వచ్చిన తొమ్మిది నెలల్లోనే మాఫీ చేశాం" –పొంగులేటి శ్రీనివాస రెడ్డి, రెవెన్యూశాఖ మంత్రిధాన్యం కొనుగోళ్లలో జాప్యంపై రైతన్నల ఆగ్రహం : ధాన్యం కొనుగోలులో జాప్యం చేస్తూ ప్రభుత్వం రైతులను అరిగోసలు పెడుతుందని కేంద్ర హోంశాఖ సహాయ శాఖ మంత్రి బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నా తూకాలు వేయడం లేదని మండిపడ్డారు. కరీంనగర్ జిల్లా ఖాజీపూర్ వద్ద కొనుగోలు కేంద్రానికి వెళ్లిన బండి సంజయ్ రైతుల బాధలను అడిగి తెలుసుకున్నారు. 90 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు వస్తే ఇప్పటివరకు 15 లక్షల మెట్రిక్ టన్నులే కొన్నారని తెలిపారు. తాలు, తరుగు, తేమ పేరుతో రైతులను అడ్డగోలుగా దోచుకుంటున్నారని ధ్వజమెత్తారు. కల్లాల్లో వడ్లు పోసి కళ్లల్లో ఒత్తులేసుకొని చూస్తున్న రైతుల గోడును పట్టించుకొని కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు.సిద్ధిపేట జిల్లాలో రైతుల ధర్నా : సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండలం పెద్దచెప్యాల కూడలిలో ధాన్యం కొనుగోలు చేయడంల అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని రైతులు ధర్నా చేశారు.

అడ్మిషన్ షెడ్యూల్‌పై ఇంటర్ బోర్డ్ కీలక నిర్ణయం

హైదరాబాద్, మే 05: ఇంటర్ అడ్మిషన్ షెడ్యూల్‌పై తెలంగాణ బోర్డు ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ (టీజీబీఐఈ) కీలక నిర్ణయం తీసుకుంది. 2026-27 విద్య సంవత్సరానికి సంబంధించిన సర్క్యూలర్‌ను తాత్కాలికంగా నిలిపివేసింది. ఈ మేరకు మంగళవారం టీజీబీఐఈ ఆదేశాలు జారీ చేసింది. ప్రతిపాదిత సంస్కరణల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించింది.త్వరలో కొత్త మార్గదర్శకాలు విడుదల చేస్తామన్న ఇంటర్ బోర్డు ప్రకటించింది. అన్ని జూనియర్ కాలేజీలకు ఈ ఆదేశాలు జారీ చేసినట్లు వివరించింది. మే 4వ తేదీన ఈ విద్య సంవత్సరానికి సంబంధించిన సర్క్యూలర్‌ను టీజీబీఐఈ జారీ చేసిన సంగతి తెలిసిందే.జూన్ 1 నుంచి తరగతులు ప్రారంభం కానుండగా, తొలి విడత అడ్మిషన్లు జూన్ 30తో ముగుస్తాయి.అలాగే ప్రవేశాల కోసం విద్యార్థులు తప్పనిసరిగా ఆధార్ కార్డు సమర్పించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.

హైదరాబాద్‌కు అంతర్జాతీయ దిగ్గజం

బీఏఎస్ఎఫ్ రాక

హైదరాబాద్, మే 5: హైదరాబాద్‌లో జర్మనీకి చెందిన అంతర్జాతీయ దిగ్గజం బీఏఎస్ఎఫ్ గ్లోబల్ సర్వీస్ హబ్‌ను ఏర్పాటు చేయనుంది. తో తెలంగాణ ప్రభుత్వానికి కీలక ఒప్పందం కుదిరింది. ఈ ప్రాజెక్ట్ ద్వారా సుమారు 3,000 మందికి కొత్త ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. ఐటీ మంత్రి శ్రీధర్ బాబుకు దీూఖీ ప్రతినిధులు లెటర్ ఆఫ్ ఇంటెంట్ అందజేశారు. ఈ సందర్భంగా గ్లోబల్ బిజినెస్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్‌ను స్థాపించనున్నట్లు ప్రకటించారు. ఈ హబ్ ఫైనాన్స్, హ్యూమన్ రిసోర్సెస్ (సేవలకు వ్యూహాత్మక కేంద్రంగా పని చేయనుంది.గ్లోబల్ సర్వీస్ డెలివరీ నెట్‌వర్క్‌కు హైదరాబాద్ కీలక కేంద్రంగా మారనుంది. 160 ఏళ్ల చరిత్ర కలిగిన ఈ అంతర్జాతీయ సంస్థ ప్రపంచవ్యాప్తంగా 200 దేశాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తోంది. హైదరాబాద్‌లో భారీ పెట్టుబడి ద్వారా తన సేవలను మరింత విస్తరించనుంది. తెలంగాణలో మరో మెగా గ్లోబల్ కంపెనీ పెట్టుబడి వచ్చినట్లు ప్రభుత్వం సంతోషం వ్యక్తం చేసింది. హైదరాబాద్‌పై అంతర్జాతీయ కంపెనీల నమ్మకం మరింత పెరుగుతోందని ఐటీ మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు.

బీసీ సమస్యలపై

కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉంది

హైదరాబాద్, మే 05: బీసీ సమస్యలపై కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ప్రభుత్వ సలహాదారు వి. హనుమంతరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గాంధీ భవన్‌లో మాట్లాడిన ఆయన, ఈ నెల 9వ తేదీన ఆమరణ నిరాహార దీక్ష చేపడతానని ప్రకటించారు. 'బీసీ హక్కుల కోసం ప్రాణం పోయినా సరే పోరాడుతా' అని స్పష్టం చేసిన వీహెచ్.. బీజేపీ బీసీ ఎంపీలు ఈ అంశంపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. 'అంబేద్కర్‌ను మా దేవుడిగా భావిస్తాం. అలాంటి మహనీయుడిని కూడా అవమానించే విధంగా పరిస్థితులు ఉన్నాయి' అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తాజాగా జరుగుతున్న జనగణనలో బీసీల ప్రస్తావనే లేకపోవడంపై ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. 'బీసీలు ఓట్లు వేయడం లేదా? వారి సమస్యలు ఎందుకు పట్టించుకోవడం లేదు?' అని వీహెచ్ కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీశారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాలకు లేఖలు రాసినా స్పందన రాలేదని వీహెచ్ ఆరోపించారు.బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా ఫలితం లేకపోయిందని తెలిపారు. ముఖ్యమంత్రి కూడా ధర్నాలు జరిగినప్పటికీ బీసీ సమస్యలపై కేంద్రం వైఖరిలో మార్పు రాలేదని వీహెచ్ వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలోనే తాను నిరాహార దీక్షకు దిగుతున్నట్లు ప్రకటించారు. వీహెచ్ ప్రకటనతో రాష్ట్ర రాజకీయాల్లో బీసీ అంశం మళ్లీ చర్చనీయాంశంగా మారింది.

టీవీకే పార్టీ శాసనసభాపక్ష నేతగా

విజయ్ ఏకగ్రీవంగా ఎన్నిక

- తమిళనాడులో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే దిశగా టీవీకే అడుగులు!
- ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు అవకాశం ఇవ్వాలని కోరుతూ గవర్నర్‌కు విజయ్ లేఖ

చెన్నై: తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో అతిపెద్ద పార్టీగా అవతరించిన టీవీకే పార్టీ శాసనసభాపక్ష నేతగా విజయ్ ఏకగ్రీవంగా ఎన్నిక్యారు. విజయ్‌ను శాసనసభాపక్ష నేతగా టీవీకే ఎమ్మెల్యేలు ఎన్నుకున్నారు. తమిళనాడులో ప్రభుత్వ ఏర్పాటుకు ఎఖ సన్నాహాలు ముమ్మరం చేసింది. ఈ మేరకు తన ఇంటి నుంచి పార్టీ కార్యాలయానికి చేరుకున్న విజయ్, ఎఖ ఎమ్మెల్యేలతో సమావేశమయ్యారు. ప్రభుత్వ ఏర్పాటుపై ఆయన శాసనసభ్యుల తో చర్చించారు. ఈ నేపథ్యంలోనే విజయ్‌ను శాసనసభాపక్ష నేతగా ఎన్నుకుంటూ ఎమ్మెల్యేలు నిర్ణయం తీసుకున్నారు.రెండు వారాల సమయం కావాలని గవర్నర్‌ను కోరిన విజయ్ మరోవైపు, తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో మ్యాజిక్ ఫిగర్‌ను అందుకోనప్పటికీ, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు అవకాశం ఇవ్వాలని కోరుతూ తమిళనాడు గవర్నర్‌కు విజయ్ లేఖ రాసినట్లు అధికారిక వర్గాలు తెలిపాయి. తమిళనాడు ఎన్నికల్లో టీవీకే అతిపెద్ద పార్టీగా అవతరించిన నేపథ్యంలో అసెంబ్లీలో తమ బలాన్ని నిరూపించుకోవడానికి రెండు వారాల సమయం కావాలని గవర్నర్‌ను విజయ్ కోరినట్లు తెలుస్తోంది. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు తమ విజయ ధ్రువీకరణ పత్రాలను పార్టీ అధినేతకు సమర్పిస్తారని, అలాగే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు అవసరమైన వ్యూహాలపై చర్చిస్తారని ఎఖ నాయకుడు నంజిల్ సంపత్ తెలిపారు. "సానుకూల ఫలితం వస్తుందన్న పూర్తి నమ్మకం నాకు ఉంది, త్వరలోనే ఒక శుభవార్తను ఆశించవచ్చు" అని అన్నారు. పెరంబూర్ నియోజకవర్గ ం వైపే విజయ్ మొగ్గు!ఇదిలా ఉండగా పెరంబూర్, తిరుచ్చి ఈస్ట్ నియోజకవర్గాల నుంచి పోటీ చేసి రెండు స్థానాల్లోనూ విజయ్ గెలవడంతో నిబంధనల ఉంటుంది. అయితే పెరంబూర్ నియోజకవర్గాన్నే విజయ్ అట్టిపెట్టుకోవాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. అటు విజయ్ ఇంటి వద్ద, టీవీకే కార్యాలయం వద్ద భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. విజయ్ కోసం పోలీసులు వీఐపీ కాన్వాయ్‌ను సిద్ధం చేశారు. పోలీసు భద్రత మధ్యే విజయ్ పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. విజయ్ అక్కడికి చేరుకోగానే ఆయనకు స్వాగతం పలకడానికి భారీ సంఖ్యలో అభిమానులు, మద్దతుదారులు గుమిగూడారు. పార్టీ ప్రధాన కార్యదర్శి ఆధవ్ అర్జున్‌తో సహా పలువురు సీనియర్ ఎఖ నాయకులు హాజరయ్యారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు పార్టీ సిద్ధాంతకర్తలకు ఎఖ అధినేత విజయ్ నివాళులు అర్పించారు. పార్టీ ప్రధాన కార్యాలయంలో పెరియార్ ఈ.వి. రామస్వామి, బి.ఆర్. అంబేద్కర్, కె. కామరాజ్, వేలు నాచియార్, అంజలై అమ్మల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

జై శ్రీరాం అంటే డబ్బులు పడతాయా,

పథకాలు వస్తాయా

హనుమకొండ: తెలంగాణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మరోసారి తీవ్ర వివాదాస్పద వ్యాఖ్యలు చేసి.. వార్తల్లో నిలిచారు. ఈనెల 10వ తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలంగాణలో పర్యటించనున్న విషయం తెలిసిందే. అయితే ప్రధాని మోదీ పర్యటనకు సంబంధించి.. గత కొన్ని రోజులుగా తెలంగాణ బీజేపీ నేతలు తీవ్ర హడావుడి చేస్తున్నారు. మూడోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి తెలంగాణకు వస్తున్న నరేంద్ర మోదీకి ఘన స్వాగతం పలకడంతోపాటు.. హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేయనున్న బహిరంగ సభకు 10 లక్షల మందిని సమీకరించి.. సూపర్ సక్సెస్ చేయాలని వ్యూహాలు రచిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే బీజేపీ నేతలపై మంత్రి కొండా సురేఖ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.బీజేపీ నేతలు సభలు, సమావేశాలు పెట్టడం.. జై శ్రీరాం అనడమే పనిగా పెట్టుకున్నారని మంత్రి కొండా సురేఖ విమర్శలు గుప్పించారు. జై శ్రీరాం అంటే పై నుంచి పైసలు పడుతున్నాయా.. పథకాలు ఏమైనా వస్తున్నాయా అని ఎద్దేవా చేశారు. ప్రధాని మోదీని తెలంగాణకు తీసుకొచ్చి ఒక మీటింగ్ పెట్టించి.. హిందీలో 4 మాటలు మాట్లాడించి.. తిరిగి పంపించేస్తారని విమర్శించారు. తెలంగాణలో ఉన్న ఇద్దరు కేంద్రమంత్రులు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఏమీ మాట్లాడరని మండిపడ్డారు.

బంగాల్ పరిశీలకుడిగా

అమిత్‌షా- అసోంకు జేపీ నడ్డా



బంగాల్: బంగాల్, అసోం, పుదుచ్చేరిలో విజయం సాధించటంతో శాసనసభాపక్ష నేతల ఎన్నికపై బీజేపీ అధిష్ఠానం దృష్టిసారించింది. ముఖ్యంగా దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన బంగాల్‌లో ఎన్నికల్లో హ్యాట్రిక్ సాధించిన బీజేపీ ఆ రాష్ట్రంలో కేంద్ర పరిశీలకులను నియమించింది. ఈ సందర్భం గా బంగాల్ పరిశీలకుడిగా కేంద్ర హోంమం త్రి అమిత్‌షా, సహపరిశీలకుడిగా ఒడిశా సీఎం మోహన్ చరణ్ మాంఝీని నియమించింది. బంగాల్ ముఖ్యమంత్రి అంశంపై పరిశీలకులు తొలుత ఎమ్మెల్యేలతో చర్చించనున్నారు. అనంతరం శాసనసభాపక్షనేతను ఎన్నుకోనున్నా రు.అసోం పరిశీలకుడిగా కేంద్రమంత్రి జేపీ నడ్డా, సహపరిశీలకుడిగా హరియాణా ముఖ్యమంత్రి నాయబ్ సింగ్ సైనీని నియమిస్తూ బీజేపీ ప్రకటన విడుదలు చేసింది. అసోంలో అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ చరిత్ర సృష్టించింది. దీంతో మరోసారి హిమంతబిశ్వ శర్మ ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించే అవకాశం ఉంది. మరోవైపు, పుదుచ్చేరి పరిశీలకుడిగా కేంద్రమంత్రి మన్‌సుఖ్ మాండవీయను నియమించింది.

6 ప్రాంతాల్లో హైడ్రా దాడులు

అక్రమ యూనిట్లపై ఉక్కుపాదం



హైదరాబాద్, మే 5: హైదరాబాద్‌లో అక్రమ మైనింగ్, క్రషింగ్ యూనిట్లు, =వీజ ప్లాంట్లపై హైడ్రా కఠిన చర్యలు చేపట్టింది. ఒక్క రోజులోనే 6 ప్రాంతాల్లో హైడ్రా ఆపరేషన్లు నిర్వహించి, అక్రమ యూనిట్లపై దాడులు చేసి కూల్చివేతలు చేపట్టింది. గండిపేట మండలం వట్టినాగులపల్లి, శేరిలింగంపల్లి మండలంలోని గౌలిదొడ్డి విలేజ్, శంషాబాద్ మండలం కొత్వాల్‌గూడలో హైడ్రా బృందాలు దాడులు నిర్వహించాయి. ఈ ఆపరేషన్లలో 6 క్రషింగ్ యూనిట్లను తొలగించగా, 12 =వీజ ప్లాంట్లను కూల్చివేశారు.పీసీబీ, మైనింగ్, రెవెన్యూ డిపార్ట్‌మెంట్ల ఫిర్యాదు మేరకు హైడ్రా ఈ చర్యలు చేపట్టింది. సంబంధిత శాఖల ఆధ్వర్యంలోనే కూల్చివేతలు జరిగాయి. అక్రమ మైనింగ్, క్రషింగ్, ఆర్ఎమ్‌సీ ప్లాంట్లతో వందల కోట్ల రూపాయల ప్రభుత్వ ఆదాయానికి అక్రమ యూనిట్లు గండి కొడుతున్న పరిస్థితి. బడా బాబుల అండతో మైనింగ్, క్రషింగ్, =వీజ ప్లాంట్లు నడుస్తున్నట్లు సమాచారం. బడాబా బుల పైరవీలతో నడుస్తున్న యూనిట్లపై ఆయా శాఖల ఫిర్యాదులతో హైడ్రా కఠిన చర్యలు తీసుకుంటోంది.

ఉచిత సమ్మర్ క్యాంపులు నిర్వహిస్తున్న బ్రహ్మకుమారీస్ సేవలు అభినందనీయం

మన మహతి న్యూస్ ప్రతినిధి పాల్వంచ:
పాల్వంచ బ్రహ్మకుమారీస్ ఆశ్రమంలో నిర్వహించిన సమ్మర్ క్యాంప్ ముగింపు కార్యక్రమంలో 38వ డివిజన్ కార్పొరేటర్ బత్తుల మధుచంద్ పాల్గొన్నారు.వేసవి సెలవులను దృష్టిలో ఉంచుకుని పిల్లల కోసం ఉచితంగా నిర్వహించిన ఈ సమ్మర్ క్యాంప్‌లో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను కార్పొరేటర్,38వ డివిజన్ ప్రజలతో కలిసి వీక్షించారు.ఈ సందర్భంగా అక్కడున్న బాలలను ప్రోత్సహిస్తూ ,రాబోయే రోజుల్లో ఇలాంటి సమ్మర్ క్యాంప్‌లను మరింత విస్తృతంగా నిర్వహించి,ఎక్కువ మంది పిల్లలకు ఉపయోగపడేలా చేయాలని సూచించారు. అవసరమైన సహాయ సహకారాలను అందిస్తానని హామీ ఇచ్చారు.అలాగే,38వ డివిజన్‌లో గెలుపొందిన సందర్భంగా కార్పొరేటర్ బత్తుల మధుచంద్ ని బ్రహ్మకుమారీస్ నిర్వాహకులు ఘనంగా సన్మానించారు.

కోఆపరేటివ్ సొసైటీ చైర్మన్ గా కొత్వాల పదవి బాధ్యతల స్వీకారం

మన మహతి న్యూస్ ప్రతినిధి పాల్వంచ:
రైతుల శ్రేయస్సుకై సొసైటీ పాలకవర్గం కృషి చేస్తుందని పాల్వంచ సొసైటీ అధ్యక్షులు, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ సహకార సంఘం అధ్యక్షులుగా కొత్వాల తోపాటు పాలకవర్గం సభ్యులు తిరిగి పదవి భాధ్యతలు స్వీకరించారు.మంగళవారం సొసైటీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో సొసైటీ పర్సన్ ఇంచార్జి యం.జయశ్రీ నుండి కొత్వాల తోపాటు వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్,సభ్యులు బుడగం రామ్మోహన్ రావు,కనగాల నారాయణరావు,చౌగాని పాపారావు,జరబన సీతారాంబాబు,సామా జనార్ధనరెడ్డి,భూక్యా కిషన్,యర్రంశెట్టి మధుసూదన్ రావు లు పదవి భాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ రైతుల బాగోగుల కోసం తిరిగి పాలకవర్గాలను నియమించిన తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.నిత్యం రైతులకు అందుబాటులో వుంటూ,వారి శ్రేయస్సుకై కృషి చేస్తామన్నారు. ప్రభుత్వం ద్వారా చేపట్టే సంక్షేమ కార్యక్రమాలను రైతులకు అందేలా కృషి చేస్తామని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సి.ఈ.ఒ. జి.లక్ష్మీనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

బాలికా సాధికారతే లక్ష్యంగా స్నేహా సమ్మర్ క్యాంపులు

- సైబర్ భద్రత, ఆర్థిక నిర్వహణపై బాలికలకు శిక్షణ
- స్నేహా క్యాంపులతో బడి మానేసిన పిల్లలకు మళ్లీ విద్యాభ్యాసం
- బాల్య వివాహాల నిర్మూలన, ఆరోగ్యం, భద్రతపై అవగాహన కల్పించాలి అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

మన మహతి న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మే 5
బాలికా సాధికారతే లక్ష్యంగా స్నేహా సమ్మర్ క్యాంపుల ద్వారా కౌమార బాలబాలికల సమస్యల పరిష్కారం, పోషణ అవసరాలు, పిల్లల సంరక్షణ, కౌమార బాలబాలికల సంఘాల ఏర్పాటు వంటి అంశాలపై విస్తృత అవగాహన కల్పించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ మినీ మీటింగ్ హాల్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ, స్నేహా సమ్మర్ క్యాంపుల ద్వారా బడి మానేసిన పిల్లలను తిరిగి విద్యాభ్యాసంలోకి తీసుకురావడానికి ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. బాల్య వివాహాల నిర్మూలనతో పాటు వాటి వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక సమస్యలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని అన్నారు.ఆరోగ్య మేళాల ద్వారా బాలికల్లో రక్తహీనత, ఆరోగ్య సమస్యలు, వ్యక్తిగత శుభ్రత, సామూహిక ఆరోగ్య అవసరాలపై అవగాహన పెంచాలని పేర్కొన్నారు. గ్రామస్థాయిలో సమస్యలను గుర్తించి బాలికలకు సురక్షిత గ్రామాల నిర్మాణానికి గ్రామ భద్రతా ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. బాలికల భద్రత, బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించే కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.బాలికలకు ఆర్థిక నిర్వహణపై అవగాహన కల్పిస్తూ బ్యాంకు ఖాతాల నిర్వహణ, పొదుపు అలవాట్లపై శిక్షణ ఇవ్వాలని చెప్పారు. క్రీడలు, యోగా, పాటలు, నృత్యాల ద్వారా వారి ప్రతిభను వెలికితీయాలని, విద్య ప్రాముఖ్యతతో పాటు భవిష్యత్ కెరీర్‌కు అవసరమైన మార్గదర్శకత్వం అందించాలని సూచించారు.మొబైల్ వినియోగంలో జాగ్రత్తలు, సైబర్ భద్రత, వ్యక్తిగత సమాచార రహస్యత, చెడు భాష వాడకంపై ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని తెలిపారు. సైక్లింగ్, ద్విచక్రవాహన శిక్షణ కార్యక్రమాలు కూడా నిర్వహించాలని సూచించారు. తల్లిదండ్రుల పట్ల కృతజ్ఞత కార్యక్రమాలు, పిల్లల గ్రామ సభలు, అంగన్‌వాడీ, ఆశా వర్కర్ల సహకారంతో గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. బాల్య వివాహాల వ్యతిరేక తీర్మానాలు గ్రామస్థాయిలో చేపట్టాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో డీఆర్డీఓ సాంబశివరావు, జిల్లా మైనార్టీ అధికారి కాంతమ్మ, డీఈఓ విజయకుమారి, డీఎం అండ్ హెచ్ఓ ఉమాగౌరి, డీడబ్ల్యూఓ సిబ్బంది, మండల విద్యాధికారులు, డీపీఎంలు ఆనంద్, వినత, ఏపీఎంలు తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన బేరి రామచంద్ర యాదవ్

శేరిలింగంపల్లి మన మహతి న్యూస్ మే 5:
మాజీ ఎంపీ, తెలంగాణ రాష్ట్ర టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్ కుమార్ యాదవ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన బీసీ కులాల ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్. మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ పుట్టిన రోజు సందర్భంగా ప్రత్యేకంగా సత్కరించారు. పూల మాలలతో, శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ అంజన్ కుమార్ యాదవ్ మంచి పదవులు చేపట్టి బీసీలకు, ఎస్సీ, ఎస్టీలకు మరింత సహాయ సహకారం అందించాలని కోరారు. పేద బడుగు బలహీన వర్గాలకు సేవలు అందించాలన్నారు.

గీతం సైన్స్ కోర్సుల అడ్మిషన్ల కోసం మే 17న ప్రవేశ పరీక్ష.

సంగారెడ్డి, మే 05,మన మహతి న్యూస్ :
గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులోని స్కూల్ ఆఫ్ సైన్స్ యూజీ, పీజీ కోర్సులలో ప్రవేశాల కోసం మే 17న గీతం అడ్మిషన్ టెస్ట్ (గాట్-2026, మూడో దశ)ను నిర్వహించనుంది. ఆసక్తి గల అభ్యర్థులు మే 14వ తేదీలోగా విశ్వవిద్యాలయ అధికారక పోర్టల్ ద్వారా తమ దరఖాస్తులను ఆన్ లైన్లో సమర్పించవచ్చని స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.రెజా మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు.యూజీసీ గుర్తింపుతో పాటు నాక్ ఏం గ్రేడ్ తో అక్రిడిటేషన్ పొందిన స్కూల్ ఆఫ్ సైన్స్ అంతర్ విభాగ విద్య, అధునాతన పరిశోధనలకు ఒక అగ్రగామి కేంద్రంగాఆవిర్భవించిందన్నారు. ప్రపంచవ్యాప్త అనుభవం కలిగిన అనుభవజ్ఞులైన అధ్యాపకుల మద్దతుతో, ఆవిష్కరణ, డీప్-టెక్ పరిశోధన, వ్యవస్థాపకతను ప్రోత్సహించే ఒక చైతన్యవంతమైన విద్య వాతావరణాన్ని స్కూల్ ఆఫ్ సైన్స్ అందిస్తోందని తెలిపారు.ఈ స్కూల్ యూజీ స్థాయిలో నాలుగు సంవత్సరాల నిడివి గల బీఎస్సీ కోర్సులను అందిస్తోందన్నారు. బయో టెక్నాలజీ, కెమిస్ట్రీ, ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, మైక్రోబయాలజీ, ఫిజిక్స్, స్టాటిస్టిక్స్ లో (ఆనర్స్) కోర్సులతో పాటు, మేనేజ్ మెంట్, సోషల్ సైన్సెస్, డేటా సైన్స్, క్వాంటం కంప్యూటింగ్ లో ఫ్లెక్సిబుల్ మైనర్ ఆప్షన్లు కూడా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. వీటితో పాటు రెండు ప్రధాన వృత్తిపరమైన కోర్సులను కూడాఅందజేస్తున్నామన్నారు. బీఎస్సీ కంప్యూటర్ సైన్స్, కాగ్నిటివ్ సిస్టమ్స్ (మూడేళ్ల కోర్సు) కంప్యూటింగ్, కాగ్నిటివ్ సైన్సెస్ ను మిళితం చేసే బహుళ విషయక కోర్సని, ఇది కృత్రిమ మేధస్సు, అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలతో పరిశ్రమ డిమాండ్ కు అనుగుణంగా రూపొందించినట్టు తెలిపారు. ఐదేళ్ల నిడివి గల బి-ఆప్టోమెట్రీ కోర్సును ఎల్.వి.ప్రసాద్ ఐ ఇన్ స్టిట్యూట్ సహకారంతో అందిస్తున్నామని, బలమైన క్లినికల్ శిక్షణ, ఉపాధి అవకాశాలతో నైపుణ్యం కలిగిన నేత్ర సంరక్షణ నిపుణులను తయారు చేస్తున్నామన్నారు.ఇక, పీజీ స్థాయిలో, బయోటెక్నాలజీ, కెమిస్ట్రీ (అనలిటికల్, ఆర్గానిక్, ఫార్మాస్యూటికల్ స్పెషలైజేషన్లు), డేటా సైన్స్, ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, ఫిజిక్స్ (మెటీరియల్ సైన్స్)లో రెండేళ్ల ఎమ్మెస్సీ కోర్సులను అందిస్తున్నట్టు తెలిపారు. ఫెలోషిప్ మద్దతుతో కూడిన ఫుల్-టైమ్ పీహెచ్.డీ. కోర్సులు కూడా పలు విభాగాలలో అందుబాటులో ఉన్నాయన్నారు. భవిష్యత్తు-కేంద్రీకృత పాఠ్యప్రణాళికను డాక్టర్ రెజా వివరిస్తూ, ప్రపంచ పారిశ్రామిక అవసరాలను తీర్చడానికి డేటా సైన్స్, క్వాంటం సైన్స్ వంటి అధునాతన రంగాలను ఆయా కోర్సులలో పొందుపరిచామని తెలిపారు. విద్యార్థులు ప్రారంభ దశలోనే పరిశోధన అనుభవాన్ని, రెండో ఏడాది నుంచే ఇంటర్న్ షిప్, ప్రముఖ శాస్త్రవేత్తలు, పరిశ్రమ నిపుణులతో ముఖాముఖితో ప్రయోజనం పొందుతారన్నారు.ఐఐటీ, సీఎస్ఐఆర్, బాబా అణు పరిశోధనా సంస్థ, డీఆర్డీవో వంటి ప్రముఖ సంస్థలతో పాటు డాక్టర్ రెడ్డీస్, టీసీఎస్ వంటి పారిశ్రామిక దిగ్గజాలతో బలమైన సహకారాలను కొనసాగిస్తూ, పటిష్టమైన పరిశోధనా అవకాశాలను, ప్రాంగణ నియామకాలను అందిస్తున్నట్టు ఆయన వివరించారు. అలాగే ప్రతిభావంతులైన విద్యార్థులు ఉపకార వేతనాల (స్కాలర్ షిప్పులు)నుఅందిస్తున్నామన్నారు. జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షలలో పొందిన చెల్లుబాటయ్యే స్కోరుతో నేరుగా మే 17న వ్యక్తిగత ఇంటర్వ్యూకు హాజరు కావచ్చని తెలిపారు. దరఖాస్తులు, ఇతర వివరాల కోసం ఞఞఞ.ఙ్రఴఒఎ.వఎబను సందర్శించాలని లేదా హెల్ప్ లైన్ 888 498 4000ను సంప్రదించాలని డాక్టర్ రెజా సూచించారు.

GITAM
DEEMED TO BE UNIVERSITY

గట్టాయిగూడెంలో వైద్య సేవలు, ఓటు మ్యాపింగ్‌పై సమీక్ష



మన మహతి న్యూస్ ప్రతినిధి పాల్వంచ:
పాల్వంచ 38వ డివిజన్ కార్పొరేటర్ బత్తుల మధుచంద్ ను ఆయన స్వగృహంలో గట్టాయిగూడెం ఏఎన్ఎం శశికళ మరియు పెరుమాలపల్లి సౌభాగ్యం (అంగన్వాడీ టీచర్) మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా డివిజన్‌లో జరుగుతున్న వైద్య సేవల గురించి ఏఎన్ఎం శశికళ ని అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి అవసరమైన అన్ని రకాల వైద్య సేవలు అందించాలని కార్పొరేటర్ సూచించారు. అదేవిధంగా బూత్ లెవల్ ఓటు మ్యాపింగ్ విషయంపై బీఎల్ఓ గా ఉన్న పెరుమాల సౌభాగ్యం ని వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఏఎన్ఎం శశికళ మరియు అంగన్వాడీ టీచర్ పెరుమాలపల్లి సౌభాగ్యం కార్పొరేటర్ ను సన్మానించారు.రాబోయే ఏఎన్ఎం సమావేశాలకు హాజరుకావాల్సిందిగా ఆహ్వానించారు.

నారాయణపేట: పశువుల తరలింపుపై తనిఖీలు ముమ్మరం

మన మహతి. న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.బక్రీద్ పండగ నేపథ్యంలో అక్రమంగా పశువుల తరలింపును అడ్డుకునేందుకు పోలీసులు కట్టుదిట్టమైన తనిఖీలు చేపట్టారు. ఈ మేరకు జిల్లా ఎస్పీ డా. వినీత్ సిబ్బందికి కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి, వివరాలను విధిగా నమోదు చేయాలని సూచించారు. ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే అప్రమత్తమై చర్యలు తీసుకోవాలని, చట్టవిరుద్ధంగా పశువులను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

హజ్రత్ ఖాజా బందె నవాజ్ దర్గా ఉర్సు ఉత్సవాల్లో పాల్గొన్న టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి.



సంగారెడ్డి, మే 05,మన మహతి న్యూస్ :
సదాశివపేట మండలం సూరారం గ్రామం లోని హజ్రత్ ఖాజే బందే నవాజ్ దర్గా 36 వ ఉర్సు ఉత్సవాల్లో టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి పాల్గొన్నారు. దర్గా ను సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఉ తీమూడు రోజుల పాటు జరిగిన ఉర్సు లో భాగంగా ఆధ్యాత్మిక ప్రవచనాలు, ఖవాలీ కార్యక్రమాలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రం తో పాటు కర్ణాటక నుండి పెద్ద ఎత్తున భక్తులు ఈ ఉర్సు లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో సిడిసి చైర్మెన్ రామ్ రెడ్డి, సూరారం గ్రామ నాయకులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి చేయూత.

మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా ఉట్కూరు.. మండల పరిధిలోని బిజ్వార్ గ్రామంలో వెలిసిన శ్రీ వ్యాసరాయల మహర్షిచే ప్రతిష్టించిన శ్రీ పడమటి ఆంజనేయస్వామి గర్భాలయ పునర్నిర్మాణంలో భాగంగా తమ వంతు ఆర్థిక సహాయంగా పులిమామిడి వాస్తవ్యులు పూజారి సంజన్న గౌడ్,శివమ్మ దంపతులు మంగళవారం తమ వంతు ఆర్థిక సహాయంగా రూ.పదివేల నూట పదహారు మంగళవారం ఆలయ కమిటీ సభ్యులకు సమర్పించారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఆలయ పునర్నిర్మాణ అభివృద్ధి కోసం గ్రామ ప్రజలు, వ్యాపారస్తులు ముందుకు రావాలని కోరడంతో దాతలు ముందుకు వచ్చి తమ వంతు సహాయ సహకారాన్ని అందిస్తున్నారని వారు తెలిపారు.ఆంజనేయ స్వామి భక్తులు,ప్రముఖులు తమ వంతు మరింత సహాయ సహకార అందించి ఆలయ నిర్మాణానికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు దొరోల్ల కృష్ణయ్య,సుధాకర్ రెడ్డి, మహేష్ గౌడ్, రామాంజనేయులు,భాస్కర్ గౌడ్,సునీత,ఉప్పు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

సంగెం మండలం: పెద్ద తండ గ్రామ పంచాయతీ పరిధి లోని నర్సరీలో మొక్కల నాటే కార్యక్రమం సర్పంచ్ ఉప సర్పంచ్ దంపతులు వినోద రవీందర్ నాయక్ నిర్వహించారు.

వరంగల్ జిల్లా మే 5 న్యూస్

పెద్ద తండా గ్రామపంచాయతీ పరిధిలోని నర్సరీలో మొక్కల నాటే కార్యక్రమం పర్యావరణ పరిరక్షణలో భాగంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో డీసీసీ ఎస్టీ సెల్ సభ్యుడు, ఉపసర్పంచ్ గుగులోత్ రవీందర్ నాయక్ పాల్గొని మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాభివృద్ధికి పచ్చదనం ఎంతో ముఖ్యమని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీతో పాటు గ్రామ సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా టాప్-10లో నిలిచిన జడ్పీహెచ్ఎస్ చాతకొండ విద్యార్థిని ప్రవిత

మన మహతి న్యూస్ లక్ష్మీదేవి పల్లి లక్ష్మీదేవిపల్లి మండలం జడ్పీహెచ్ఎస్ చాతకొండ పాఠశాలకు చెందిన విద్యార్థిని ఉప్పునూరి ప్రవిత పదో తరగతిలో 562 మార్కులు సాధించి జిల్లాలో టాప్-10లో స్థానం దక్కించుకుంది.ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డీఈఓ బి. నాగమణి, ఏడి శంభు ప్రసాద్ తదితరులు ప్రవితను ఘనంగా సన్మానించారు. అలాగే పాఠశాల హెచ్ఎం పి. కృష్ణయ్యను కూడా అభినందించారు.ఈ విజయంపై పాఠశాల సిబ్బంది ఆనందం వ్యక్తం చేస్తూ, ప్రవితకు శుభాకాంక్షలు తెలిపారు.

ఘట్‌కేసర్ తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి

- ఘట్‌కేసర్ తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి భూ భారతి సమస్యల పరిష్కారానికి

- భూ భారతి సమస్యల పరిష్కారానికి అధికారులకు సూచనలు



మన మహతి న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఘట్‌కేసర్ మే 5

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి మంగళవారం ఘట్‌కేసర్ మండల తహసీల్దార్ కార్యాలయాన్ని కీసర ఆర్డీవో రాజేష్ కుమార్‌తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా సాదా బైనామా, భూ భారతి పెండింగ్ అప్లికేషన్లను పరిశీలించిన ఆయన, పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలని తహసీల్దార్‌ను ఆదేశించారు. తెలంగాణ ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన భూమి రికార్డుల సమగ్ర పోర్టల్ 'భూ భారతి'లో ఎదురవుతున్న సమస్యల పరిష్కారానికి అవసరమైన సూచనలు జారీ చేశారు.పెండెన్సీకి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్న అదనపు కలెక్టర్, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా దరఖాస్తుల పరిష్కారంలో వేగం పెంచాలని సూచించారు. సాదా బైనామా, భూ భారతి రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఘట్‌కేసర్ తహసీల్దార్ చంద్రశేఖర్, సీనియర్ అసిస్టెంట్ ఆదిత్య పాల్గొన్నారు.

ప్రైవేట్ మిల్లర్ల వద్దకు వెళ్లి మోసపోకండి: రైతులకు నిర్మలా జగ్గారెడ్డి సూచన.

సంగారెడ్డి, మే 05,మన మహతి న్యూస్ :

సంగారెడ్డి జిల్లా సదాశివపేట, కొండాపూర్ మండలాల్లో వడ్ల కొనుగోలు కేంద్రాలను టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి మంగళవారం ప్రారంభించారు. సదాశివపేట పట్టణంలోని మార్కెట్ కమిటీతో పాటు నందికంది, మారేపల్లి, కొండాపూర్, తేర్పొల్, గొల్లపల్లి, మాల్కాపూర్ గ్రామాల్లో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేంద్రాలను ప్రారంభించి రైతులతో మాట్లాడారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు ప్రైవేట్ మిల్లర్ల వద్దకు వెళ్లి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వద్దనే తమ పంటను విక్రయించాలని విజ్ఞప్తి చేశారు. పిఎసిఎస్ ఆధ్వర్యంలో నడుస్తున్న ఈ కేంద్రాల్లో సన్న బియ్యం విక్రయిస్తే క్వింటాల్‌కు రూ.500 బోనస్ అందుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అలివేని నర్సింహ రెడ్డి, వైస్ చైర్మన్ కంది కృష్ణ, సదాశివపేట మున్సిపల్ చైర్మన్ అంజమ్మ సత్యనారాయణ, వైస్ చైర్మన్ చిరు, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు సిద్దన్న, వ్యవసాయ శాఖ అధికారులు, సంబంధిత మండలాల తహశీల్దార్‌లు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

అభయాంజనేయ స్వామి పూజోత్సవం కార్పొరేటర్ రవి నాయక్ నివాసంలో పాల్గొన్న ఏనుగుల రాకేష్ రెడ్డి.

హనుమకొండ జిల్లా మే 5 న్యూస్

ఆంజనేయం.శ్రీ జయ శ్రీ సీతారామ ఆత్మీయ సోదరుడు, కార్పొరేటర్ లావుడియా అనూష రవి నాయక్ స్వామి స్వగృహంలో ఏర్పాటు చేసిన శ్రీ అభయాంజనేయ స్వామి పూజోత్సవంలో ఎనుగుల రాకేష్ రెడ్డి మరియు గ్రామ నాయకులు ఆంజనేయ స్వామిలు పాల్గొనడం జరిగింది ఆ సీతారాములు, అభయాంజనేయుల ఆశీస్సులతో సకల ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ప్రార్థించడం జరిగింది.

డీసీసీ కార్యవర్గ సభ్యునిగా ఎన్నికైన సందర్భంగా ఎమ్మెల్యే కు,నేతలకు కృతజ్ఞతలు తెలిపిన మామిండ్ల సురేష్



హనుమకొండ, అక్షర సవాల్ :డీసీసీ కార్యవర్గ సభ్యునిగా ఎన్నికైన సందర్భంగా 31వ డివిజన్ న్యూ శాయంపేట కు చెందిన మామిండ్ల సురేష్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, హనుమకొండ అధ్యక్షులు ఇనుగాలా వెంకట్రామ్ రెడ్డి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం నేతలను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మామిండ్ల సురేష్ తన సోదరు డు 31 డివిజన్ కార్పొరేటర్ మామిళ్ల రాజుతో కలిసి ఈ పదవి రావడానికి సహకరించిన నాయిని రాజేందర్ రెడ్డి, వెంకట్రాం రెడ్డి, బట్టి శ్రీనివాస్, ఇవి శ్రీనివాసరావు తదితరులకు, డివిజన్ కాంగ్రెస్ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ప్రజల మధ్య ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, పార్టీ బలోపే తానికి ఎల్లప్పుడూ పాటుపడతానని మామిండ్ల సురేష్ తెలిపారు.

ఆశ్రమ ఉన్నత పాఠశాల చెన్నంగలగడ్డలో ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

మన మహతి న్యూస్ ఇల్లందు

ఇల్లందు మండలం ఆశ్రమ ఉన్నత పాఠశాల చెన్నంగలగడ్డలో 2003--2004 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల హెచ్ఎం బి. నామా నాయక్ అధ్యక్షత వహించగా, పూర్వ విద్యార్థి మరియు సింగరేణి డైరెక్టర్ తిరుమలరావు విశిష్ట అతిథిగా హాజరయ్యారు.సమ్మేళనం లో పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ, భయం, భక్తి, క్రమశిక్షణ వంటి విలువలను ఈ పాఠశాల నుంచే, ఇక్కడి ఉపాధ్యాయుల ద్వారానే నేర్చుకున్నామని పేర్కొన్నారు. తమ విజయాలలో గురువుల పాత్ర ఎంతో గొప్పదని కొనియాడారు.విశిష్ట అతిథి తిరుమలరావు మాట్లాడుతూ, తల్లిదండ్రులు, గురువులను గౌరవించే వారు సమాజంలో గౌరవాన్ని పొందుతారని తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాలలో గతంలో హెడ్‌మాస్టర్లుగా పనిచేసిన రిటైర్డ్ హెచ్ఎంలు ముత్తయ్య, భీముడు, పురుషోత్తం, అంజయ్య, కోటేశ్వరరావు, డి. వెంకటేశ్వర్లను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించి ఆశీర్వాదాలు పొందారు.ఈ కార్యక్రమంలో బాల, హరిలాల్, దేవేందర్, రమేష్, సురేష్, బి. రవీందర్, అర్జున్, వెంకటేశ్వరరావు, రవీందర్, రాజేష్, రవి, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

భద్రాచలంలో వేసవి శిక్షణ శిబిరాలను అకస్మికంగా తనిఖీ చేసిన పిఓ రాహుల్

భద్రాచలం మే 6,మన మహతి న్యూస్ :భద్రాచలంలోని గిరిజన బాలికల పాఠశాల వికాసం పాఠశాలలో జరుగుతున్న సమ్మర్ క్యాంపును ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ మంగళవారం తనిఖీ చేశారు. విద్యార్థులు ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ డాన్స్ కంప్యూటర్ విద్యలో చూపిస్తున్న ప్రతిభను ఆయన అభినందించారు. శిక్షకుల సూచనలు పాటిస్తూ ప్రతిరోజు క్రమం తప్పకుండా సాధన చేస్తేనే ఈ కలలు భవిష్యత్తులో ఉపయోగపడతాయని సూచించారు. విద్యార్థుల మేధాశక్తిని వెలుకి తీయడమే ఈ శిబిరాల లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిడి అశోక్ క్యాంపు ఇన్చార్జి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

తిరువూరు తంగళ్ళబీడు అక్రమ గుడి నిర్మాణం-పశువుల సంత-రేషన్ మాఫియా కు కోడి జూదపందాలకు

- అవినీతి అక్రమాలకు సహకరిస్తున్న అధికారులపై!

- 9,వ తేదీ రాష్ట్ర ముఖ్యమంత్రి వారికి ఫిర్యాదు చేస్తున్న!

- మానవహక్కుల పరిరక్షణ,ప్రజా సమితి,ఆంధ్రప్రదేశ్ వైస్ ప్రెసిడెంట్ మెహర్ బాబా వాసం!

మన మహతి ప్రతినిధిభ్రమరాంబ తిరువూరు న్యూస్,మే.6

తిరువూరు నియోజవర్గంలో రేషన్ మాఫియా దగ్గర నుండి ఇసుక మాఫియా కోడి జోధ పందాలపై జరిగిన అక్రమాలపై అదేవిధంగా తంగిళ్ళ బీడు లో జరుగుతున్న అక్రమ కట్టడం నిర్మాణాన్ని నిలుపుదల చేయకుండా ఆక్రమణదారులకు సహకరిస్తున్న నగర పంచాయతీ రెవెన్యూ అధికారులపై తొమ్మిదో తేదీన ఏ.కొండూరు మండలంలో రానున్న ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వారి దృష్టికి స్టేజిపై

ఈ సమస్యలపై ఫిర్యాదు చేయుటకు సిద్ధంగా ఉన్నానని అదేవిధంగా తిరువూరు నియోజవర్గం మండలాల్లో రెవెన్యూలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ చుట్టూ తిరిగిన ఆ కలెక్టర్ మల్ల రెవెన్యూ అధికారులకి ఫార్వర్డ్ చేసిన చాలా రెవెన్యూ సమస్యలు పరిష్కారం కాకుండానే ఉన్నాయని అటువంటప్పుడు ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదికలు ఈ ప్రజా దర్బార్లు ఎందుకని ప్రశ్నించిన మెహర్ బాబా. అటువంటి సమస్యలను కూడా కొన్ని సమస్యలను ముఖ్యమంత్రి వారి దృష్టికి తీసుకెళ్లడానికి సిద్ధంగా ఉన్నానని మానవ హక్కుల పరిరక్షణ ప్రజా సమితి ఆంధ్రప్రదేశ్ వైస్ ప్రెసిడెంట్ మెహర్ బాబా తెలిపారు.

కాచనపల్లి క్రీడా పాఠశాలలో సమ్మర్ కోచింగ్ క్యాంప్‌ను పరిశీలించిన ఐటీడీఏ క్రీడల అధికారి బోల్లి గోపాల్ రావు

మన మహతి న్యూస్ గుండాల భద్రాచలం ఐటీడీఏ ఆధ్వర్యంలో కాచనపల్లి క్రీడా పాఠశాలలో నిర్వహిస్తున్న సమ్మర్ కోచింగ్ క్యాంప్‌ను ఐటీడీఏ క్రీడల అధికారి బి. గోపాల్ రావు సందర్శించారు. ఉదయం 5:30 గంటల నుంచే ప్రతి క్రీడా ప్రాంగణాన్ని ప్రత్యక్షంగా పరిశీలిస్తూ క్యాంప్ నిర్వహణపై సమగ్రంగా ఆరా తీశారు.ఈ సందర్భంగా ఆర్చరీ, అథ్లెటిక్స్, చెస్, కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్ మరియు రెస్లింగ్ (కుస్తీ) క్రీడల్లో శిక్షణ పొందుతున్న విద్యార్థులకు విలువైన సూచనలు చేశారు. క్రీడాకారులు క్రమశిక్షణతో శిక్షణ పొందాలని, తమ ప్రతిభను మరింత మెరుగుపరుచుకోవాలని ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్‌మాస్టర్ కే. వెంకటేశ్వర్లు, ఫిజికల్ డైరెక్టర్ పి. శిరోమణి, అలాగే సమ్మర్ కోచింగ్ క్యాంప్‌కు హాజరైన క్రీడా శిక్షకులు పాల్గొన్నారు.

కొండపల్లి శాంతినగర్ ప్రాంతంలో అక్రమ రేషన్ బియ్యం నిల్వ చేసిన కల్లంపై అధికారులు దాడి

- అక్రమ రేషన్ మాఫియా డాన్లు సరికొత్త కోణంలో అక్రమ రేషన్ నిల్వ!

- రైతుల వడ్ల కల్లాల టైపులో రేషన్ మాఫియా అక్రమ రేషన్ నిల్వ!

మన మహతి ప్రతినిధిభ్రమరాంబ ఇబ్రహీంపట్నం న్యూస్,మే.6

ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం మండలం కొండపల్లి శాంతినగర్ ప్రాంతంలో అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యం కల్లంపై అధికారులు దాడి నిర్వహించారు.

కొత్త పన్నాగాలలో రేషన్ మాఫియా అక్రమ రేషన్ బియ్యం నిల్వ ఉంచిన పరిస్థితులు ఎవరికి అనుమానం రాకుండా గ్రామాల్లో

అన్నదాతలు వడ్ల కల్లాల టైపులో అదే ప్లేస్ లో అక్రమ రేషన్ వేసిన బియ్యాన్ని నిలవ చేయడం ఆశ్చర్యంగా ఉందని ప్రజలు వాపోతున్నారు.ఇబ్రహీంపట్నం పోలీసులు,రెవెన్యూ శాఖ సంయుక్తంగా చేపట్టిన ఈ ఆపరేషన్‌లో భారీగా బియ్యం బస్తాలు స్వాధీనం చేసుకున్నారు.శాంతినగర్‌లోని అభినందన ఫ్లాట్స్‌లో సుమారు 600.బస్తాల రేషన్ బియ్యం అక్రమంగా నిల్వ ఉంచినట్లు గుర్తించారు. ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం పీడీఎస్ ఎస్ డీటీ రామకృష్ణ మాట్లాడుతూ,స్వాధీనం చేసుకున్న బియ్యం నిల్వలపై పూర్తిస్థాయి విచారణ కొనసాగుతోందని తెలిపారు.ఈ కేసులో అక్రమ రవాణాకు సంబంధించి దేరంగుల గోపిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

ఈ వ్యవహారంపై మరిన్ని వివరాలు త్వరలో వెల్లడిస్తామని అధికారులు పేర్కొన్నారు. మరికొన్ని నిజాలు మరో సంచికలో

జి.కొండూరు మండల తహసిల్దార్ కార్యాలయం ఎదుట వృద్ధ దంపుతులు నిరసన

- మంత్రి లోకేష్ ఫోటోతో తాసిల్దార్ కార్యాలయం ఎదుట బటాయించిన వృద్ధా దంపతులు!

మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ జి.కొండూరు న్యూస్,మే.6 జి.కొండూరు మండలం కుంటముక్కల గ్రామానికి చెందిన వృద్ధ దంపతులుగత 5.నెలలుగా ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్లో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు వెళ్లిన పరిష్కారం కావడం లేదు అంటూ ఆరోపణ.ఉన్నతాధికారులు ఆదేశించిన జి.కొండూరు రెవిన్యూ ఆఫీసు వారికి సమస్యను పరిష్కరించే సమయం లేదంటూ మండిపాటు.తమకు న్యాయం జరిగేదాకా కదిలేది లేదని జి.కొండూరు తహసిల్దార్ కార్యాలయంలో వృద్ధ దంపతులు లోకేష్ ఫోటోతో నిరసన.ఏ పని చేయలేని స్థితిలో ఉన్న మమ్మల్ని ఆదుకోవాలంటూ నారా లోకేష్ కు వేడుకుంటున్న వృద్ధ దంపతులు. భూవివాద విషయంలో కాళ్లు అరిగేదాకా తిరిగిన న్యాయం దక్కలేదంటూ ఆవేదన వ్యక్తం చేసిన వృధ దంపతులు.

కార్మికుల హక్కుల పరిరక్షణకై ఐక్యంగా ఉద్యమిద్దాం: సి ఐ టి యు జిల్లా సహాయ కార్యదర్శి భూక్య రమేష్

కొత్తగూడెం, మే 5 మన మహతి న్యూస్:

సిఐటియు కొత్తగూడెం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మేడే వారోత్సవాలు మే 1 నుండి 7వ తేదీ వరకు నిర్వహణలో భాగంగా హనుమాన్ బస్తి సెంటర్‌లో నాలుగవ రోజు కార్యక్రమాలు ఘనంగా కొనసాగాయి. ఈ సందర్భంగా జరిగిన సభలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి భూక్య రమేష్ పాల్గొని మాట్లాడుతూ కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం కార్మికులు, ప్రజలు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.మేడే అమరవీరుల త్యాగాల ఫలితంగా వచ్చిన కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చిందని ఆయన విమర్శించారు. కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటాలు ఉధృతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్మికులు దేశ ఉత్పత్తిలో కీలక భాగస్వాములని, వారి హక్కులను కాపాడడం సమాజ బాధ్యత అని పేర్కొన్నారు.మేడే వారోత్సవాల ముగింపు సభ మే 7న సాయంత్రం 5 గంటలకు బస్టాండ్ సెంటర్‌లో జరుగుతుందని, అన్ని రంగాల కార్మికులు అధిక సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు. కార్మికులు, కర్షకులు ఐక్యంగా ముందుకు వచ్చి ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలను ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు లిక్కి బాలరాజు, అంబాల దుర్గమ్మ,

సింగరేణి కాంటాక్ట్ కార్మిక సంఘం బ్రాంచ్ నాయకులు గూగులోత్ సక్రాం, ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షుడు మందా నాగకృష్ణ, సీనియర్ నాయకులు ఎంఎస్ రాజు, మాజీ కౌన్సిలర్ వాసా భారతి, స్వచ్ఛమిత్ర యూనియన్ కార్యదర్శి నిహారిక, సిఐటి నాయకులు గిరి ప్రసాద్, విజయ్ మోహన్, రాజారాం, అల్తాఫ్, శ్యామ్, బస్తీ పెద్దలు ఎండి సర్వర్ పాల్గొన్నారు.

హైడ్రా భారీ ఆపరేషన్ - ఒకేరోజు 6 ప్రాంతాల్లో దాడులు - 6 క్రషింగ్ యూనిట్లు, 12 ఆర్ఎంసీ ప్లాంట్లు నేలమట్టం

హైదరాబాద్: హైదరాబాద్‌లో అక్రమ మైనింగ్‌పై హైడ్రా కొరడా ఝుళిపిస్తోంది. అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న స్టోన్ క్రషింగ్, ఆర్ఎంసీ యూనిట్లపై భారీ స్థాయిలో చర్యలు చేపట్టింది. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, మైనింగ్, రెవెన్యూ శాఖల ఫిర్యాదులతో రంగంలోకి దిగిన హైడ్రా, ఒకే రోజు 6 ప్రాంతాల్లో దాడులు నిర్వహించి 6 క్రషింగ్ యూనిట్లతో పాటు, 12 ఆర్ఎంసీ ప్లాంట్లను తొలగించింది. భవిషత్తులో ఆ ప్రాంతాల్లో స్టోన్ క్రషింగ్ చేయడానికి వీలు లేకుండా యంత్ర సామగ్రిని ధ్వంసం చేసింది. రూ.వందల కోట్లలో ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతుందన్న సంబంధిత శాఖల ఫిర్యాదుల మేరకు పలు ప్రాంతాల్లో దాడులు నిర్వహించి అక్రమ మైనింగ్‌కు ఫుల్‌స్టాప్ పెట్టింది. హైడ్రా మంగళవారం భారీ ఆపరేషన్ చేపట్టింది. అనుమతులు లేకుండా మైనింగ్, క్రషింగ్, ఆర్ఎంసీ యూనిట్లను నడుపుతున్న వారిపై చర్యలకు దిగింది. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, మైనింగ్ శాఖల నుంచి ఫిర్యాదు అందగానే రంగంలోకి దిగిన హైడ్రా, ఈరోజు ఉదయం ఒకేసారి 6 ప్రాంతాల్లో బుల్డోజర్లతో దాడులు చేసి అక్రమ మైనింగ్‌కు ఫుల్‌స్టాప్ పెట్టింది. 12 ఆర్ఎంసీ ప్లాంట్లను తొలగించింది. రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం వట్టినాగులపల్లి, శేరిలింగంపల్లి మండలంలోని

గౌలిదొడ్డి, శంషాబాద్ మండలం కొత్వాల్‌గూడ ప్రాంతాల్లో ఈ దాడులు చేసింది. ఇష్టానుసారం క్వారీలు తవ్వి, స్టోన్ క్రషింగ్‌తో దుమ్ము రేపి, పరిసరాలను నాశనం చేసే వారిపై హైడ్రా చర్యలు తీసుకుంది. విపరీతమైన దుమ్ముతో వాతావరణాన్ని కాలుష్యం చేయడాన్ని నియంత్రించింది. బండ రాళ్లను పేల్చి పరిసర ప్రాంతాల్లోని నివాసాలకు ముప్పుగా పరిణమించిన అక్రమ మైనింగ్‌కు ఫుల్‌స్టాప్ పెట్టిన హైడ్రా, 6 చోట్ల స్టోన్ క్రషింగ్ యూనిట్లను నేల కూల్చింది. భవిష్యత్తులో అక్కడ స్టోన్ క్రషింగ్ చేయడానికి వీలు లేకుండా యంత్ర సామగ్రిని తొలగించింది. గతంలో మైనింగ్, పీసీబీ శాఖల హెచ్చరికలను పట్టించుకోకుండా యథేచ్ఛగా సాగుతున్న అక్రమ మైనింగ్‌కు హైడ్రా మంగళవారం శాశ్వతంగా చెక్ పెట్టింది. అందరూ బడాబాబులే : రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం వట్టినాగుల పల్లి, శేరిలింగంపల్లి మండలంలోని గౌలిదొడ్డి, శంషాబాద్ మండలం కొత్వాల్‌గూడలో అక్రమ మైనింగ్‌కు పాల్పడిన వారంతా బడా సంస్థలకు చెందిన వారే కావడం గమనార్హం. కలెక్టర్? ఫిర్యాదుతో రంగంలోకి హైడ్రా : అక్రమ మైనింగ్ జరుగుతున్న యూనిట్లను డిస్మాంటల్ చేయమని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ హైడ్రాకు విజ్ఞప్తి చేశారు. ఎలాంటి అనుమతులు లేకుండా మైనింగ్‌కు పాల్పడుతున్న యూనిట్లను తొలగించాలని కోరారు. గౌలిదొడ్డిలో గ్రేట్ ఇండియా మైనింగ్ సంస్థ, వట్టినాగులపల్లిలోని మూడు చోట్ల పరమేశ్ సింగ్ స్టోన్ క్రషర్, శ్రీ లక్ష్మీ కన్‌స్ట్రక్షన్స్, పృథ్వీ స్టోన్ క్రషర్, కొత్వాల్‌గూడలో స్టోన్ క్రషర్ సంస్థలు అక్రమ మైనింగ్‌కు పాల్పడ్డాయి. ఈ సంస్థలకు తోడు మక్తా భగత్‌సింగ్ అనే వ్యక్తి స్టోన్ క్రషింగ్‌ను పెద్దఎత్తున చేపట్టారు. రూ.వందల కోట్ల ప్రభుత్వ ఆదా యానికి గండి : ఈ సంస్థలు అక్రమ మైనింగ్, క్రషింగ్ యూనిట్లతో రూ.వందల కోట్ల ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టారు. రూ.కోట్లలో కరెంట్ బిల్లులు బకాయిలు ఉండటంతో విద్యుత్ సరఫరా నిలిపివేస్తే డీజిల్‌తో యూనిట్లను నడిపిస్తున్నారు. ఈ పరిణామాలతో పాటు మైనింగ్, పీసీబీ అనుమతులు లేకుండా యూనిట్లు నడపడంతో రంగారెడ్డి కలెక్టర్ లేఖ రాయగా హైడ్రా చర్యలు చేపట్టింది. కాలుష్య కారక యూనిట్ల తొలగింపుతో పరిసర ప్రాంత ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. రంగనాథ్ వివరణ : కొత్వాల్‌గూడలో క్రషింగ్ యూనిట్ల తొలగింపుపై హైడ్రా కమిషనర్ వివరణ ఇచ్చారు. కొత్వాల్‌గూడలో తొలగించిన క్రషింగ్ యూనిట్ తిరుమల మెటల్ ఇండస్ట్రీకి చెందినదని స్పష్టం చేశారు. రాఘవ స్టోన్ క్రషర్ యూనిట్ తొలగించామని తప్పుడు ప్రచారం జరిగిందని, అక్రమ క్రషర్లు, ఆర్ఎంసీ ప్లాంట్లపై హైడ్రా ఆపరేషన్‌పై పూర్తి వివరాలు ఇస్తామని వెల్లడించారు.

జూబ్లీహిల్స్ బాలికల ట్రాప్ కేసుపై సజ్జనార్ స్పెషల్ ఫోకస్

హైదరాబాద్, మే5 : జూబ్లీహిల్స్ బాలికల ట్రాప్, చీటింగ్ కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ కేసులో ఇద్దరు అన్నదమ్ములు.. 19 మంది మైనర్లను ట్రాప్ చేసినట్లుగా పోలీసులు గుర్తించారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను మీడియాకు హైదరాబాద్ పోలీసు కమిషనర్ వీసీ సజ్జనార్ వెల్లడించారు. నిందితులను విచారించామని.. ఈ విచారణలో పలు విషయాలు వెలుగులోకి వచ్చాయని తెలిపారు. జూబ్లీహిల్స్ పోలీసు స్టేషన్‌లో మూడుగంటల పాటు నిందితులను సీపీ ప్రశ్నించారు. అర్జున్ అలియాస్ చంద్ర శేఖర్ ఆజాద్, ప్రవీణ్‌లను అరెస్ట్ చేసి కస్టడీకి తీసుకున్నట్లు చెప్పారు. రిచ్ కిడ్స్‌ను అర్జున్, ఆయన సోదరుడు ప్రవీణ్ టార్గెట్ చేశారని సజ్జనార్ వెల్లడించారు. మైనర్లను ట్రాప్ చేసి ఖరీదైన కార్లలోనే లైంగిక చర్యలకు అర్జున్ పాల్పడ్డాడని తెలిపారు. ఇన్‌స్టాగ్రామ్‌లో ఎస్కార్ట్‌గా ఉంటూ మైనర్లకు వల విసిరారని చెప్పా రు. అర్జున్‌ను ఇన్‌స్టాగ్రామ్‌లో 150 మంది అమ్మాయిలు ఫాలో అవుతున్నారన్నారు. ఇన్‌స్టా గ్రామ్‌లో ప్రస్తుతం అర్జున్ ప్రొఫైల్‌ను తాము లాక్ చేశామని తెలిపారు. ఇద్దరు నిందితులకు వారి తల్లి మీనాకుమారి కూడా సహకరిం చినట్లుగా గుర్తించామని అన్నారు. నిందితుల కుటుంబం

గుంటూరుకు చెందినదిగా తమ దర్యాప్తులో తేలిందన్నారు. బాలికలు అట్రాక్ట్ అయ్యేలా ఇన్‌స్టాగ్రామ్‌లో అర్జున్ రీల్స్ చేశాడని అన్నారు. అక్కడి నుంచి బాలికలను ట్రాప్ చేసి రిచ్‌గా కారులో షికారు అంటూ హైదరాబాద్ రోడ్లపై అర్జున్ అన్నదమ్ములు తిప్పారని చెప్పారు. తమతో ఫిజికల్ రిలేషన్ పెట్టుకునేలా బాలికలపై ఒత్తిడి చేశారన్నారు. ఆ వీడియోలను కూడా నిందితులు రికార్డు చేశారని.. సమయం చూసి తాము ఓ బిజినెస్ మొదలుపెడతామని బాధితులను నమ్మించి డబ్బు అడిగేవారని తెలిపారు. అలా ఓ బాలిక ఇంట్లో తెలియకుండా రూ. 13 లక్షలను నిందితులకు ఇచ్చిందన్నారు. గత ఏడాది కూడా ఇలాగే మరో మైనర్‌ను అర్జున్ ట్రాప్ చేశారని తెలిపారు. ఈ కేసులో మూడు రోజుల పాటు జైల్లో ఉండి ఆయన బయటకు వచ్చారని సీపీ సజ్జనార్ పేర్కొన్నారు.

ఆర్ట్ ఆఫ్ లివింగ్ 'అన్ సంగ్ హీరోస్' అవార్డులు

హైదరాబాద్ : ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ 45వ వార్షికోత్సవాలు, విశ్వ విఖ్యాత మానవతావాది, ఆధ్యాత్మికవేత్త గురుదేవ్ శ్రీశ్రీ రవిశంకర్ 70 సంవత్సరాల నిరంతర సేవ సందర్భంగా ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ 'అన్ సంగ్ ఎవ్విరిడే హీరోస్' పేరిట ఒక కార్యక్రమానికి దేశవ్యాప్తంగా శ్రీకారం చుట్టింది. సమాజానికి స్ఫూర్తివంతమైన సేవ లను నిస్వార్థంగా అందిస్తున్న వ్యక్తులను, సంస్థ లను గుర్తించి సత్కరించటం, తద్వారా మరిం తమందిలో సేవా స్ఫూర్తిని కలిగించటం ఈ కార్యక్రమపు ఉద్దేశం. ఈ సందర్భంగా తెలం గాణలోని 19మంది హీరోలను గుర్తించి హైదరాబాద్ కేశవ మెమోరియల్ ఆడిటోరియంలో ఆదివారం (మే 3న) ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన హరియాణా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ.. గురుదేవ్ ఆధ్వర్యంలో దిల్లీలో జరిగిన ప్రపంచ సాంస్కృతిక ఉత్సవాల నిర్వహణ సందర్భంగా ఆర్ట్ ఆఫ్ లివింగ్ కార్యకర్తలు యమునా నదిని స్వచ్ఛంగా తీర్చిదిద్దిన వైనాన్ని గుర్తుచేసుకున్నారు. ప్రపంచ వ్యాప్తంగా సంఘర్షణల నివారణకు శ్రీశ్రీ చేసిన కృషిని ప్రస్తావిస్తూ.. అయోధ్య వివాద పరిష్కారం, కరోనా సమయంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ సేవలను కొనియాడారు. తెలంగాణా వ్యాప్తంగా వివిధ రంగాలలో సేవ చేస్తూ సత్కారం అందుకున్నవారిని అభినందించారు. ఏ స్వార్థం లేకుండా సమాజానికే సేవ చేసేవారే అసలైన హీరోలని వ్యాఖ్యానించారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ సీనియర్ టీచర్ రవి మాట్లాడుతూ.. స్వప్రయోజనాలకు అతీతంగా సమాజానికి సేవచేస్తున్న వారిని ఈ విధంగా సత్కరించుకోవ టం సంస్థకు, సమాజానికి గౌరవమని అన్నారు. గత 45 సంవత్సరాలుగా ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ వివిధ రంగాలలో చేపట్టిన కార్యక్ర మాలను ప్రస్తావించారు. మనసులో స్వచ్ఛత, ఆలోచనలో స్పష్టత, చేసే పనిలో నిబద్ధత ఉన్నపుడు సేవ అవుతుందనే గురుదేవ్ శ్రీశ్రీ రవిశంకర్ మాటలను సభా వేదికగా గుర్తు చేసుకున్నారు.

హైదరాబాద్ ఎంఎంటీఎస్సెకండ్ ఫేజ్ విస్తరణ.. మూడు కొత్త స్టేషన్లు, ఈ ప్రాంతాల్లోనే..!

హైదరాబాద్: పెరుగుతున్న హైదరాబాద్ నగర జనాభాకు అనుగుణంగా రవాణా వ్యవస్థను మెరుగుపరిచే క్రమంలో భాగంగా వ్యవస్థలో కీలక మార్పులు చోటుచేసుకోనున్నాయి. నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి వస్తున్న వినతులను పరిగణన లోకి తీసుకున్న దక్షిణ మధ్య రైల్వే కొత్తగా మూడు స్టేషన్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. అల్వాల్ లయోలా కాలేజీ, ఆనంద్‌బాగ్, మౌలాలీ క్వార్టర్స్ సమీపంలో ఈ స్టేషన్లను నిర్మించేందుకు అవసరమైన సాధ్యాసాధ్యాల నివేదికను రైల్వే బోర్డుకు సమర్పించింది. ఘట్‌కేసర్ నుంచి సనత్‌నగర్ మధ్య ఎంఎం టీఎస్ రెండో దశ రైళ్ల రాకపోకలు ప్రారంబ ్మైన నేపథ్యంలో.. ఈ మార్గంలో కొత్త స్టేషన్ల అవసరం పెరిగింది. వాస్తవానికి పదేళ్ల క్రితమే ఈ సెక్షన్‌లో ఆరు స్టేషన్ల నిర్మాణం చేపట్టాలని ప్రణాళికలు రూపొందించారు. అల్వాల్ లయోలా కాలేజీ వద్ద స్టేషన్ ఏర్పాటు చేయా లని స్థానికులు, విద్యార్థుల నుంచి పెద్ద ఎత్తున డిమాండ్లు వచ్చాయి. దీనిపై స్పందించిన డివిజనల్ రైల్వే మేనేజర్ బృందం ఇటీవల సంబంధిత లెవల్ క్రాసింగ్‌ను సందర్శించి, స్టేషన్ నిర్మాణానికి ఉన్న సాంకేతిక అవకాశాలను పరిశీలించి నివేదికను ప్రధాన కార్యాలయానికి

పంపారు. రైల్వే నిబంధనల ప్రకారం సబర్బన్ ప్రాంతాల్లో ప్రతి రెండు కిలోమీటర్లకు ఒక స్టేషన్ ఉండాలి. అయితే చర్లపల్లి నుంచి నేరేడ్‌మెట్ వరకు ప్రస్తుతం ఒక్క స్టేషన్ కూడా లేదు. దీనివల్ల మల్కాజిగిరి చుట్టుపక్కల నివసించే వేలాది మంది ప్రయాణికులు చర్లపల్లి లేదా నిజామాబాద్ మార్గంలో వెళ్లే రైళ్లను ఎక్కాలంటే చాలా దూరం ప్రయాణించాల్సి వస్తోంది. ఆనంద్‌బాగ్‌లో కొత్త స్టేషన్ నిర్మిస్తే మల్కాజిగిరి నియోజకవర్గ పరిధిలోని కాలనీవాసులకు ఎంఎంటీఎస్ సేవలు అందుబాటులోకి వస్తాయి. మౌలాలీలోని రైల్వే క్వార్టర్స్ పరిసరాల్లో దాదాపు 2 వేలకు పైగా గృహాలు ఉన్నాయి. రైల్వే ఉద్యోగుల కుటుంబాలతో పాటు చుట్టుపక్కల ప్రైవేట్ కాలనీల ప్రజలకు ఈ ప్రాంతంలో స్టేషన్ లేకపోవడం పెద్ద లోటుగా మారింది. ఇక్కడ కొత్త స్టేషన్ నిర్మిస్తే వేలాది మందికి నేరుగా నగరంలోని ఇతర ప్రాంతాలకు వెళ్లే అవకాశం దక్కుతుంది. కాగా, తెలంగాణ ప్రభుత్వం ఎంఎంటీఎస్ రెండో దశ పనుల కోసం తన వంతు నిధులను విడుదల చేస్తూ ప్రాజెక్టును వేగవంతం చేస్తోంది. ముఖ్యంగా ఐటీ కారిడార్, శివారు ప్రాంతాల మధ్య అనుసంధానత పెంచడం ద్వారా రోడ్లపై ట్రాఫిక్ రద్దీని తగ్గించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ మూడు కొత్త స్టేషన్లు పూర్తయితే సామాన్య, మధ్యతరగతి ప్రజలకు అత్యంత చౌకైన, వేగవంతమైన మార్గం అందుబాటులోకి వస్తుంది. రైల్వే బోర్డు నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చిన వెంటనే టెండర్ల ప్రక్రియ ప్రారంభమయ్యే అవకాశం ఉంది.

రాష్ట్రంలో ఆ 51 కులాల పేర్ల మార్పు - బీసీ కమిషన్ సిఫార్సులకు ఆమోద ముద్ర

తెలంగాణ ప్రభుత్వం బీసీ కమిషన్ సిఫార్సుల వల్ల 51 కులాలను 'జాతులు, సంచార, అర్ధ సంచార కులాలు'గా గుర్తించేందుకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. బీసీఏలో 49, బీసీఈలో 2 కులాలకు డీఎన్?టీ జారీ చేసేందుకు అంగీకరించింది. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సీడ్ పథకానికి అవసరమైన అర్హులను ఎంపిక చేసుకోవడానికి డీఎన్?డీగా నోటిఫై చేసి ధ్రువపత్రాలు జారీ చేయాలని డీఎన్?టీ బోర్డు ఇప్పటికే సూచించింది. దీనిపై 51 కులాలను సంచార జాతులుగా గుర్తిస్తూ బీసీ కమిషన్ సమగ్ర అధ్యయనం చేసి ప్రభుత్వానికి సిఫార్సులు చేసింది. దీనిని ఆర్డీవోల ఆధ్వర్యంలో జారీ చేయాలని సూచించింది. బీసీ కమిషన్ రాష్ట్రవ్యాప్తంగా బహిరంగ విచారణలు, కుల సంఘాలతో సమావేశాలు నిర్వహించి విస్తృ

తంగా చర్చించింది. జనవరి 2025లో 8 కులాల పేర్ల మార్పు, పర్యాయపదాలు చేర్చడంపై నోటిఫికేషన్ జారీ చేసి అభ్యంతరాలు కోరింది. వచ్చిన సూచనలు, అభ్యంతరాల ఆధారంగా తుది సిఫార్సులు సిద్ధం చేసి ప్రభుత్వానికి సమర్పించింది. పిలవడానికి ఇబ్బందికరంగా ఉన్న కులాల పేర్లు మార్పు : కొన్ని కులాల పేర్లను మార్చాలంటూ కుల సంఘాలు చేస్తున్న విజ్ఞప్తిపై బీసీ కమిషన్ స్పందించింది. ఈ విషయంపై క్షేత్రస్థాయి పర్యటనలు నిర్వహించింది. చివరకు చేసిన సిఫార్సులను మంత్రి మండలి ఆమోదించింది. రాష్ట్రంలో కొన్ని కులాల పేర్లు పిలవడానికి చాలా ఇబ్బందికరంగా ఉన్నాయి. ఆయా కులాలను పిలిచినప్పుడు వారిని తిట్టినట్టుగా ఉంది. దీంతో ఆ కులస్థుల ఆత్మగౌరవాన్ని కాపాడేలా ప్రభుత్వం వాటి పేర్లను మార్చాలని నిర్ణయం తీసుకుంది. దీనివల్ల కొన్ని కులాల పేర్లను తొలగించి, నూతన పేర్లను పెట్టారు. తరాలపై ప్రతికూల ప్రభావం : ఏళ్లుగా కొన్ని కులాల పేర్లు సామాజికంగా చులకనగా, తిట్లుగా మారాయి. ఇది విద్య, ఉపాధి, వివాహాలు, సామాజిక గౌరవం వంటి అన్ని రంగాల్లో ప్రభావం చూపుతోందని సంఘాలు ఫిర్యాదు చేశాయి. పేర్లు మార్చడం ద్వారా ఆయా సమాజాలకు కొత్త గుర్తింపు, గౌరవం లభించి తర్వాతి తరాలపై ప్రతికూల ప్రభావం తగ్గుతుందని కమిషన్ అభిప్రాయపడింది. దీంతో కులాల పేర్లను మార్చడానికి సిద్ధమైంది. కులాల పేర్లలో మార్పులు : కులం పేరుతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి ఆ పేరును తొలగించారు. దొమ్మర కులం పేరును తొలగించి గడవంశీయగా (గ్రూప్-ఏగా నంబరు 7) మార్చింది. పిచ్చకుంట్ల పదాన్ని తీసివేసి వంశరాజ్‌గా (బీసీఏ, నంబరు 18) పేర్కొంది. బీసీడీలోని నంబరు 29 కింద శుద్రకులం పేరును తొలగించారు. ఆ కులం స్థానంలో తమ్మాలి మార్చారు. బుడుబుక్కల కులానికి బీసీఏలో నంబర్? 4గా ఉంది. దీనికి శివక్షత్రియ పేరును పర్యాయపదంగా చేర్చారు.

కేసీఆర్ కుటుంబాన్ని అరెస్ట్ చేసే దమ్ము రేవంత్‌కు లేదా

కరీంనగర్, మే 5: సీఎం రేవంత్ రెడ్డిపై కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్ర విమర్శలు గుప్పిం చారు. కేసీఆర్ కుటుంబాన్ని అరెస్ట్ చేసే దమ్ము రేవంత్ రెడ్డికి లేదా అని ప్రశ్నించారు. మంగళ వారం మీడియాతో మాట్లాడుతూ.. కాళేశ్వరం అవినీతిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని నిలదీశారు. విద్యుత్ కొనుగోళ్ల అవినీతిపై రేవంత్ మళ్లీ వెనకడుగు వేస్తున్నారని విమర్శించారు. 'కేసీఆర్‌తో బేరం కుదరలేదా. ఢిల్లీకి మూటలు సరిగా ముట్టడం లేదా. అన్ని కేసులను సీబీఐకి ఎందుకు అప్పగిస్తారు' అంటూ మండిపడ్డారు. రైతులు ఏడుస్తున్నారని.. వారి విషయంలో ప్రభుత్వానికి మానవత్వం లేదని కేంద్ర మంత్రి విరుచుక ుపడ్డారు. ఎంతమంది చనిపోతే రేవంత్ రెడ్డి కళ్లు చల్లబడతాయంటూ వ్యాఖ్యానించారు. కొనుగోళ్లు వెంటనే జరపాలని.. కోత పెడితే ఊరుకోమని హెచ్చరించారు. ప్రధాని మోదీ వస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వానికి పుట్టగతులు ఉండ వన్నారు.

మమ్మల్ని కేసీఆర్ పంపించిండు.. రైతులకు కేటీఆర్ భరోసా.

వరంగల్ జిల్లా : వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, పార్టీ నేతలతో కలిసి వరంగల్ జిల్లా గీసుగొండ మండలం ఊకల్ సొసైటీలోని మక్కల కొనుగోలు కేంద్రాన్నిసందర్శించారు. కొనుగోలు కేంద్రంలో ఉన్న మహిళా రైతులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మహిళా రైతులు తాము ఎదుర్కొంటున్న సమస్యలు, తమ బాధలను కేటీఆర్‌కు చెప్పుకున్నారు. ప్రభుత్వం దిగొచ్చే దాకా పోరాటం కొనసాగిస్తామని ఈ సందర్భంగా కేటీఆర్ వారికి భరోసా ఇచ్చారు. 'మొదట కొనిపించాలే.. ఇక్కడి నుంచి మొత్తం ఎత్లిపించాలి అంతే కదా. అప్పుడు యూరియా బస్తాల కోసం ఏడ్చినం.. ఇప్పుడు మక్కజొన్న కోసం గోస పడుతున్నం సార్ అని రైతులు గోడు వెళ్లబోసుకున్నారు. చిన్న చిన్న పిల్లలను పట్టుకుని లైన్‌లో చెప్పులు పెట్టుకొని యూరియా బస్తాల కోసం చచ్చిపోయినం. వర్షం పడితే మక్కజొన్నల పరిస్థితి ఏందని అడిగితే.. పండనప్పుడు ఏడ్చుడే.. పండినప్పుడు ఏడ్చుడే అని' తమ బాధ చెప్పుకున్నారు.

ఖమ్మంలో అత్యాధునిక క్రికెట్ స్టేడియం - రూ.100 కోట్లతో నిర్మాణం!

ఖమ్మం: అంతర్జాతీయ స్థాయిలో క్రీడాకారులను తయా రు చేయటమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేకంగా స్పోర్ట్స్ పాలసీని అమలు చేస్తోంది. క్రీడలకు పెద్ద పీట వేస్తూ.. వారికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై ఫోకస్ పెట్టా రు. అందులో భాగంగా.. ఖమ్మం జిల్లాలో అంతర్జాతీయ హంగులతో కూడిన భారీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణానికి వేగంగా అడుగులు పడు తున్నాయి. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ ్మల నాగేశ్వరరావు ఈ ప్రాజెక్టుపై ప్రత్యేక శ్రద్ధ వహించి పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ అధికారులతో రూ.92.76

కోట్ల వ్యయంతో కూడిన సమగ్ర నివేదికను రూపొందించారు. ఖమ్మం శివార్లలోని రఘునాథపాలెం పరిధిలో నాగ్‌పూర్-అమరావతి గ్రీన్ ఫీల్డ్ హైవేను ఆనుకుని ఉన్న 21.20 ఎకరాల స్థలాన్ని ఈ స్పోర్ట్స్ హబ్ కోసం గుర్తించారు. ఈ కాంప్లెక్స్‌లో ప్రధాన ఆకర్షణగా రూ.15 కోట్లతో ఫ్లడ్‌లైట్లతో కూడిన క్రికెట్ స్టేడియ ంను నిర్మించనున్నారు. దీనివల్ల రాత్రివేళల్లోనూ డే-నైట్ మ్యాచ్‌లు నిర్వహించుకునే వీలు కలుగుతుంది. అంతేకాకుండా క్రీడాకారుల సౌకర్యార్థం అత్యాధునిక హాస్టల్ భవనం, జిమ్, గెస్ట్ హౌస్‌లను కూడా ప్రతిపాదించారు. కేవలం క్రికెట్‌కే పరిమితం కాకుండా, ఒలింపిక్ క్రీడలను ప్రోత్సహించేలా షూటింగ్ హాల్, ఆర్చరీ షెడ్, బాస్కెట్‌బాల్, వూషూ, బాక్సింగ్ హాల్స్ ఏర్పాటు చేయనున్నారు. బహుళ ప్రయోజన ఇండోర్ హాల్‌లో కబడ్డీ, ఖోఖో పోటీలు నిర్వహించవ చ్చు. స్విమ్మింగ్ పూల్, ఫుట్‌బాల్ గ్రౌండ్, ఇండోర్, ఔట్‌డోర్ క్రికెట్ ప్రాక్టీస్ నెట్స్ ఈ కాంప్లెక్స్ ప్రత్యేకతలు. పర్యావరణ హితంగా ఉండేలా ఇక్కడ సౌర విద్యుత్ ప్లాంట్‌ను కూడా ప్రతిపాదించడం విశేషం. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు వ్యవసాయం బలోపేతం అవుతుండగా.. అదే గ్రామీణ యువతకు క్రీడల్లో రాణించే అవకాశం కల్పించడమే ఈ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లక్ష్యం.

Printed, Published & Owned by Boda prakash s/o krishna h.no 3-2 satyanarayana puram Edulapuram khammam rural Telanagana 507003 , Printed at Maddineni Nageshwara Rao , H.NO 1-17-18 , Svn Colony, Edulapuram, khammam rural Telanagana 507003, EDITOR : Boda prakash PH : 9000005078 & 9133935333 , RNI. NO TGTEL/26/A0372. EMAIL: manamahati@gmail.com